తెలంగాణ ప్రభుత్వం

# పౌరసరఫరాల శాఖ కార్యాలయం

సోమాజిగూడ, హైదరాబాద్ 500082

పత్రిక ప్రకటన :

తేదీ : 14.01.2019

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

## ఆహార భద్రత నుంచి పౌష్టికాహార భద్రత దిశగా

## కమీషనర్ శ్రీ అకున్ సబర్వాల్

డెక్కన్ దెవలప్‌మెంట్ సొసైటి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం "పాత పంటల జాతర" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దాదాపు 1500 మంది మహిళా రైతులు "సంఘాలుగా" ఏర్పాడి సజ్జలు, కొర్రలు, రాగులు, అరికెలు, సాములు వంటి చిరుధాన్యాలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా "20వ పాత పంటల జాతర"ను సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అర్జున్ నాయక్ తండాలో డెక్కన్ దెవలప్‌మెంట్ సొసైటి (డిడిఎస్) ఆధ్వర్యంలో చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించేందుకు బయోడైవర్సిటి (జీవవైవిధ్య) ఫెస్టివల్ (మొబైల్) ను నిర్వహించింది. ఈ జాతర ప్రారంభోత్సవానికి కమీషనర్ శ్రీ అకున్ సబర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కమీషనర్ అకున్‌సబర్వాల్ మాట్లాడుతూ... వ్యవసాయ ప్రధానమైన పంజాబ్ రాష్ట్రంలో పుట్టిన నాకు వ్యవసాయం పైన ఉన్న ప్రేమనే ఈ జాతరకు రావడానికి ముఖ్య కారణం అని అన్నారు. ఈ సంస్థ ద్వారా దాదాపుగా 5000 మంది పేద, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సంఘటితంగా చిరు ధాన్యాలను పండిస్తూ సామాజిక, ఆర్థిక అసమానతలను దాటి, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత వైపుగా అడుగులు వేయడం మెచ్చుకోదగ్గ విషయం అని అన్నారు, రైతులు తమకు ఇష్టమైన పంటను పండించుకొనే హక్కును గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతుబందు" పథకం రైతులకు ఎంతో మేలు కల్గిస్తుందని అన్నారు.

పౌష్టికహార భద్రతను సాధించే క్రమంలో చిరుధాన్యాలు ఎంతో విలువైనవి అని, తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో పండే చిరు ధాన్యాలతో ఆహారభద్రతతో పాటు పౌష్టికాహార భద్రతను సాధించవచ్చు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పౌరసరఫరాల శాఖ కమీషనర్ శ్రీ అకున్ సబర్వాల్, సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ గాలెబ్ హజరయ్యారు. ఈ కార్యక్రమంలో జీవవైవిధ్య పట్ల ఎంతో కృషి చేసిన బిలాల్ పూర్ గ్రామానికి చెందిన శ్రీమతి మేథరి నాగమణి, అలగోల్ గ్రామానికి చెందిన శ్రీమతి మిసనగారి ఇందిరమ్మలను సత్కరించారు.

---

పౌరసరఫరాల శాఖ కార్యాలయం నుంచి జారీచేయబడినది.